

పార్టీలో చేరుతున్న నేతకు గులాబీ కండువా కప్పుతున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు మేలు

- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్
- పార్టీలో కాంగ్రెస్, యూత్ నాయకుల చేరిక

గోదావరిఖని, అక్టోబర్ 22: బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు మేలు జరిగిందని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ సబ్బండ జనుల అభ్యున్నతే లక్ష్యంగా అద్భుతమైన మ్యానిఫెస్టోను రూపొందించారని కొనియాడారు. ఆదివారం గోదావరిఖని నుంచి గతంలో కాంగ్రెస్ నుంచి జడ్పీటీసీగా పోటీ చేసిన అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లికి చెందిన మడ్డి వెంకటేశ్, కందుల యువసేన సభ్యులు గాజుల ప్రశాంత్, జగన్‌మోహన్‌రెడ్డి, గుడా నితీన్ రెడ్డి, సునీల్ రెడ్డి, నేరెళ్ల అజయ్, చల్ల సిద్ధార్థ్, రామకృష్ణ, శంకర్ సాయి, చల్లా ప్రకాశ్ రాజు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి చందర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడతూ సీఎం కేసీఆర్ పాలనలో అమలవుతున్న పథకాలు, మేనిఫెస్టో నచ్చి చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, గీట్ల శంకర్, మండ రమేశ్, వాసు, దాసరి శ్రీనివాస్, సరన్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# దేశానికి తెలంగాణ దిక్సూచి

- మన ఇంటిపార్టీ బీఆర్‌ఎస్
- ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ సర్కారు పెద్దపీట
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లోకి 500 మంది యువకులు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన దాసరి



పార్టీలో చేరిన నాయకులతో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్22: సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ దేశానికే దిక్సూచి అని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్‌ను ఇంటి పార్టీ భావించాలని ప్రజలను కోరారు. ఆదివారం పెద్దపల్లి 29వ వార్డులో కౌన్సిలర్ ఇల్లందుల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మహిళలు, యువత దాదాపు 500 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అరవై ఏండ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలను ఓటు బ్యాంక్‌గానే చూసింది తప్పా వారి సంక్షేమానికి చేసిందేమీలేదని మండిపడ్డారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెండ్లిళ్లకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నదని చెప్పారు. మైనార్టీ పిల్లలకు ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసిందని చెప్పారు. ఇందులో చదివే ఒక్కో విద్యార్థి పై రూ. 1. 10 లక్షలు ఖర్చు చేస్తుందని చెప్పారు. తెలంగాణలో మౌజం, ఇమాంలు నెలకు రూ. 7వేల గౌరవ వేతనం ఇస్తుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యం, రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతుబంధు రూ.16 వేల రూపాయలకు పెంచుతామని, ఆసరా పింఛన్లను రూ. 5వేలకు, వికలాంగుల పింఛను రూ.6000 లకు పెంచుతామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగిరేలా ఆశీర్వదించాలన్నారు. ముస్లిం నాయకులు, మహిళలు లేచి నిలబడి కారు గుర్తు ఓటు వేస్తామని చెప్పారు. ఎండీ జాహిర్, ఎండీ అహ్మద్ బేగ్, షేక్ బాబర్, ఎండీ గౌస్, ఎండీ నజీమ్, ఎండీ ఆహ్మద్, సుల్తానా, సలీం, ఖలీల్, తాజ్, జుబేర్‌తో పాటు 500 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమత – ప్రశాంత్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ నాజ్మిన్ సుల్తానా మొబిన్, కౌన్సిలర్లు, నాయకులు నాంసాని సరేష్, పైడ రవి, పెంచాల శ్రీధర్, ఖదీర్, తబ్రీజ్, అవునూరి రవి, అష్రఫ్, జావిద్, గండు రంగయ్య, కుంభం సంతోష్, జంబు భాయ్, జావేద్, అజీజ్, వెన్నం రవి, అఖిల్, నిఖిల్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించండి

- కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించండి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- కమ్మర్‌ఖాన్‌పేట బీఆర్‌ఎస్ నాయకులతో సమావేశం

ధర్మారం,అక్టోబర్ 22: ఇంటింటికీ వెళ్లి సర్కారు అమలు చేస్తున్న పథకాలను వివరించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని కార్యక్రమాలను వివరించి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించాలని దిశానిర్దేశం చేశారు. ఆదివారం కరీంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కమ్మర్‌ఖాన్‌పేట గ్రామ బీఆర్‌ఎస్ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ప్రచార వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుబంధు సాయం, ఆసరా పింఛన్ల పెంపుపై గడగడపకు వెళ్లి విడమరిచి చెప్పాలని ఉద్బోధించారు. తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. కేసీఆర్ బీమా, తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి ద్వారా నిరుపేద మహిళలకు ప్రతినెలా రూ. 3000 గౌరవ భృతి, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీని రూ. 15లక్షలకు పెంపుపై అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా తాను గ్రామంలో చేసిన అభివృద్ధిని తెలియజెప్పాలన్నారు. గ్రామంలో కారు గుర్తుకు పెద్దసంఖ్యలో ఓట్లు పడేలా కృషి చేయాలని చెప్పారు. తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ , ఆర్బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ ఉప్పుల శ్రీనివాస్, నాయకులు దాసరి స్వామి, గుజ్జుల మహేందర్‌రెడ్డి, గుజ్జుల వెంకట్‌రెడ్డి, మెంగెని అంజయ్య, పులిపాక బక్కమ్మ పాల్గొన్నారు.

# కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- పట్టుబడ్డ రూ. 27.62 లక్షలు తిరిగి అందజేత..
- విలేకరుల సమావేశంలో మంథని ఆర్డీవో హనుమానాయక్



సెంటినరీకాలనీలో ఈవీఎంలను భద్రపరుస్తున్న ఆర్డీవో

మంథని, అక్టోబర్ 22: ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హనుమానాయక్ తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో ఆధారాలు లేకుండా డబ్బు తరలిస్తుండగా 17 మందిని పట్టుకొని వారి వద్ద రూ. 27,62,510 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. జిల్లా ఎన్నికల కమిటీ పూర్తి స్థాయిలో విచారణ జరిపిందన్నారు. సరైన పత్రాలు చూపించడంతో తనిఖీల్లో పట్టుబడ్డడ రూ.27,62,510 నగదును సంబంధిత వ్యక్తులకు తిరిగి ఇచ్చివేశామని పేర్కొన్నారు. అదే విధంగా డీజే, సౌండ్స్ బాక్స్‌లకు తరలిస్తుండగా ఎన్నికల అధికారులు పట్టుకోగా వాటికి ఎలాంటి పత్రాలు చూపించక పోవడంతో రెండు కేసులు నమోదు చేశామన్నారు. అదే విధంగా పలు రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు సోషల్ మీడియా వేదికగా వివాదస్పద వ్యాఖ్యలు చేసుకుంటున్నారని, వీటిపై సైతం చర్యలు తీసుకోవడం సంబంధిత పోలీసులను ఆదేశించామన్నారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలో జేఎన్టీయూహెచ్ కళాశాలకు చేరుకున్న ఈవీఎం మిషన్లను ఆర్డీవో హనుమానాయక్ ఆధ్వర్యంలో పలు రాజకీయ పార్టీల నాయకులు సమక్షంలో అధికారులు భద్ర పరిచారు.

